# ఇక కాంగ్రెస్ పతనం తప్పదు..

- మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ
- బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ప్రచారం



మంథని : బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకుడికి కండువా కప్పుతున్న పుట్ట శైలజ



మంథని : వృద్ధురాలిని ఆప్యాయంగా హత్తుకుంటున్న పుట్ట శైలజ



కమాన్‌పూర్: పెంచికల్ పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామగిరి : బేగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మంథని, నవంబర్ 26: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీ పతన తప్పదని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా పట్టణంలోని పోచమ్మవాడలో పుట్ట శైలజ ఆదివారం ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు లోని గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడారు. రైతులకు పెట్టుబడి సాయంగా బీఆర్ఎస్ సర్కారు అందిస్తున్న రైతు బంధు పథకం డబ్బులు జమ కానివ్వద్దని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుల కుట్రలను పటాపంచలు చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ రైతుబంధు సాయం పంపిణీ చేసుకోవచ్చని గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలంతా ఆకర్షితులై బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారని మండిపడ్డారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్ మంథని నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన అజీమ్ బీఆర్ఎస్‌లో చేరగా పుట్ట శైలజ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కొత్త శ్రీనివాస్, ఆరెపల్లి కుమార్, కొట్టె పద్మ రమేశ్, వీకే రవి, ఎంఎస్ రెడ్డి, ఎస్‌కే యాకుబ్, నక్క నాగేంద్ర శంకర్, శ్రీపతి బానయ్య, మాచిడి రాజుగౌడ్, గొబ్బూరి వంశీ, గర్రెపల్లి సత్యనారాయణ, మిట్ట సత్యనారాయణ, దువ్వాసి రవీందర్ పాల్గొన్నారు.

**బేగంపేటలో ఇంటింటా ప్రచారం**

రామగిరి, నవంబర్ 26 : మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరుతూ బేగంపేటలో సోలార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర అశోక్ కుమార్ గౌడ్, సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలను అందించి సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేగోళపు భానుగౌడ్, ఉదారి సదానందం, గోగుల మహేందర్, బుర్ర రాజేందర్, వినయ్ సాగర్, పిడుగు సతీష్, కోండ్ర సంజీవ్, సముద్రాల వెంకటాద్రి చార్యులు, బుగ్గ కొమురయ్య, రేనుకుంట్ల సమ్మయ్య, రంగం మధు, గోవిందుల రాజేందర్, కర్రె మహేందర్,మహిళ నాయకురాళ్లు కళావతి, పిడుగు లక్ష్మి పాల్గొన్నారు.

**ఊరూరా.. ప్రచారం**

కమాన్‌పూర్, నవంబర్ 26: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని కోరుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొల్లం లింగమూర్తి పటేల్

# బహుజన బిడ్డ మధూకర్‌కే మద్దతు

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్**

మంథని, నవంబర్ 26: బహుజన బిడ్డ పుట్ట మధూకర్‌కే తమ మద్దతు అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ తెలిపారు. అన్నారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. 40సంవత్సరాల 40 ఏళ్లుగా మంథని నియోజకవర్గాన్ని ఒకే కుటుంబం పాలిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. బీసీ బిడ్డ పుట్ట మధుకర్‌ను గెలిపించుకుంటే మంథని నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. నేటి తరం యువతకు చరిత్ర తెలియాలనే ఉద్దేశంతో పుట్ట మధుకర్ మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మరో మూడు రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెంట అజయ్‌పటేల్, సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి పోతరాజు, మంథని నియోజకవర్గం ఇన్‌ఛార్జి పెద్దపల్లి మధూకర్, జక్కుల సతీశ్, కాల్వ మధు, గరిగే కోటేశ్వర్, ఆకుల శ్రీనివాస్‌పటేల్ పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

ముత్తారం నవంబర్ 26: మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. డీజే సౌండ్స్, మహిళల కోలాటాలతో ఆడుతుపాడుతూ బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటు ఓయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి పుట్ట మధుకర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఉన్న నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. పుట్ట లింగమ్మ ట్రస్టు పేరిట పేదింటి ఆడపిల్లలకు వివాహాలు జరిపించారని, కాలేజీలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చారని, ఉచిత అంబులెన్స్ సౌకర్యం, వైద్య సహాయం అందించారన్నారు. అలాంటి మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే నాయకుడు పుట్ట మధు

మంథని రూరల్, నవంబర్ 26: అందుబాటులో ఉండే నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు తాము మద్దతు తెలుపుతున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్) జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ తెలిపారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ శివారులోని బంకెట్ హాల్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. పదవీలో ఉన్నా..లేకున్నా పుట్ట మధూకర్ చేస్తున్న అభినందనీయ మన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకుంటే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే, వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్‌మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్‌మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సంతోష్‌మాదిగ, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంఛార్జి శిలపార హరీష్‌మాదిగలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నఎమ్మార్పీస్ (టీఎస్) జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ

# ‘మున్నూరు కాపులపై కాంగ్రెస్ దాడి సరికాదు’



మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

మంథని రూరల్, నవంబర్ 26: మున్నూరు కాపులపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలలు చేసిన దాడిని సంఘం నాయకులు ఖండించాఉ. ఎక్లాస్‌పూర్ శివారులోని బంకెట్ హాల్‌లో ఆదివారం వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు వస్తున్నటువంటి జనాదరణ చూసి ఓర్వలేకనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడి చేస్తున్న వారికి ఓటుతో ప్రజలు గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను రాజకీయ సమాధి చేయాలని చూస్తున్నారన్నారు. పుట్ట మధుకు మున్నూరు కాపులు మద్దతు ఇస్తుండడంతో ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ చంద్రమౌళి కారును ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేది లేదన్నారు. మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్, జిల్లా అధ్యక్షుడు తొగరి సురేశ్, రామగిరి మండల అధ్యక్షుడు ఎలువాక అజయ్, చిట్టంపల్లి అనిల్ కుమార్, బొడ్డు శేఖర్, సంజీవ్, ప్రణీత్, ప్రవీణ్, గణేశ్, రాకేశ్, రాజేందర్, శేఖర్, మల్లేశ్, రాకేశ్, రఘు, మధూకర్, కిరణ్, ప్రసాద్, పవన్, సహీత్, రఘు, శ్రీకాంత్, రాజు, అజయ్, సురేశ్, మహేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.